కథ 2009



Blank

# 20

13 ఉత్తమ కథల సంకలనం

# కథ 2009

*

సంపాదకులు

**వాసిరెడ్డి నవీన్**
**పాపినేని శివశంకర్**

కథాసాహితి

**KATHA - 2009**

*Collection of best Short Stories of the year 2009*

*Released*
**on 21st November 2010 at Hyderabad by Kolakaluri Enoch**

*Publication No. 20*

*Writers*
Swamy, Daggumati Padmakar, Mallipuram Jagadish, Bhanukiran, Sannapureddi Venkata Ramireddy, Attada Appalnaidu, B. Ajay Prasad, Aari Seetaramaiah, Nalluri Rukmini, Peddinti Ashok Kumar, Gorti Sai Brahmanandam, Vamsy, Anil S. Royal

*Editors*
**Vasireddy Naveen**
**Papineni Sivasankar**

*Publication*
**Katha Sahiti**
164, Ravi Colony, Trimulgherry
Secunderabad - 500 015
Ph.: 040-2779 7691

*Copies available at*
**Visalandhra Book House,** Bank Street, Hyd. and its Branches in A.P., **Prajashakti Book House,** Hyd. and its branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyd., **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyd., **Telugu Book Shop,** Kachiguda, Hyd., **Prabhava,** Pogathota, Nellore.

Composed & Designed at **Akshara Creators,** Hyderguda, Hyderabad-029. Ph.:23244088.

Printed at **Charita Impressions,** Azamabad Industrial Area, Hyderabad. Ph.: 27678411.

₹ **50**
$: **10**

20th VOLUME

## మా మాట

**20** సంవత్సరాల ప్రయాణం. ఎన్నో అనుభవాలు, ఎంతో ఆనందం...

1991లో కథ 90 వెలువరించిన నాటి నుండి ఈనాటి వరకూ కాస్త ఆలస్యంగానే అయినా క్రమం తప్పకుండా ఈ సంకలనాలు వెలువడుతూనే ఉన్నాయి.

సాహితీలోకానికి ఈ సంకలనాల ద్వారా మేము ఇచ్చిందాని కన్నా వేల కథలు చదవటం ద్వారా మేమే ఎంతో నేర్చుకున్నాం, అనుభవించాం, పలవరించాం. ఈ ప్రయాణంలో కొన్ని కథల ఎంపికలో పొరపాట్లు దొర్లి బాధపడిన సందర్భాలూ ఉన్నాయి. దిద్దుకుంటూనే మళ్ళీ పొరపాట్లు, మళ్ళీ దిద్దుబాట్లు...

ఈ 20 సంవత్సరాల సందర్భానికి గుర్తుగా 1990-2009 మధ్యకాలంలో కథ సిరీస్‌లో అచ్చయిన 140 మంది రచయితలు రాసిన 272 కథల నుంచి ఎంపిక చేసిన 30 కథల సంకలనం **రెండు దశాబ్దాలు కథ 1990-2009**ని పాఠకులకు అందిస్తున్నాం. అభ్యర్థించగానే ఈ బృహత్తరమైన బాధ్యతను తలకెత్తుకుని పూర్తి చేసిన ఈ సంకలనం సంపాదకులు **జంపాల చౌదరి, ఎ.కె. ప్రభాకర్, గుడిపాటి** గార్లకు కృతజ్ఞతలు. నిజానికి ఇది రెండు దశాబ్దాల ఉత్తమ కథల సంకలనం మాత్రమే కాదు, రెండు దశాబ్దాల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనచిత్రానికి కథారూపం కూడా. దీన్నీ పాఠకులు ఆదరిస్తారన్న నమ్మకం మాకుంది.

ఈ నిరాటంక ప్రయత్నానికి నైతిక బలాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తున్నది **కె. శివారెడ్డి, వేమూరి రామారావు, ఖమిడిపాటి జగన్నాథరావు, జంపాల చౌదరి, అల్లం రాజయ్య, నవోదయ రామ్మోహనరావు** గార్లు.

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ నగరాలతో పాటు ఫిలడెల్ఫియా, బెంగుళూరు, ఢిల్లీలతో సహా పదిహేను చోట్ల ఆవిష్కరణ సభలను ఒక ఉత్సవంలా జరుపుకోవడానికి ప్రోత్సహించి, సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు.

సంపాదకులకు మించిన ఆదుర్దాతో, ఉత్సాహంతో సంకలనాల ప్రచురణకు సహకరించే ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ఒకరు **అక్షర సీత**, మరొకరు **పరుచూరి సుబ్బయ్య**. **కథ 90** నుండి ఇప్పటివరకూ 18 సంకలనాలకు **పొన్నపల్లి సీత** అక్షరాలను, అందాలను అద్దారు. వాటిని అంతే శ్రద్ధతో అచ్చు వేసింది **పరుచూరి సుబ్బయ్య**.

కథ ముఖచిత్రాలను ఎంతో అందంగా రూపొందించడంలో సహకరించిన ఆంధ్ర దేశం గర్వించదగ్గ గొప్ప చిత్రకారులు **శీలా వీర్రాజు, వైకుంఠం, శంఖు, అక్బర్, ఏలె లక్ష్మణ్, కాపు రాజయ్య, తీర్థం బాలాజీ, యాసాల బాలయ్య, చంద్ర, గిరిధర్ గౌడ్, చిత్ర, కూరెళ్ళ శ్రీనివాస్...** వీరితో పాటు కథలకు బొమ్మలను అందించిన ఆయా చిత్రకారులకు కృతజ్ఞతలు.

ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిన తర్వాత కూడా ఇరవై ఏళ్ళుగా ఈ సంకలనా లను తక్కువ ధరలకే అందించడానికి వీలుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వచ్చిన సాహిత్యాభిమానులు అనేకమంది ఉన్నారు. వీరిలో- ఇండియా టుడేలో అచ్చయిన తన కథకి వచ్చిన పారితోషికం చెక్కుని విరాళంగా ఇచ్చి కథ 90 అచ్చవడానికి సహకరించిన **కె. సదాశివరావు** దగ్గర నుంచి **డా॥ సి. నారాయణరెడ్డి, నాగభైరవ కోటేశ్వరరావు, కోటపాటి మురహరిరావు, వెల్దుర్తి హర్షవర్ధన్, కువైట్‌లోని సాహితీ మిత్రుల** వరకూ ఉన్నారు. ఇప్పుడు గత పది సంవత్సరాలుగా నిరాటం కంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న **తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా)** వారికి, అందుకు సహకరిస్తున్న **జంపాల చౌదరి**, అమెరికాలోని ఇతర సాహితీమిత్రులు- వీరందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.

తమతమ పత్రికల్లో తగిన ప్రాచుర్యాన్ని కల్పించి పదేళ్ళుగా ఈ సంకలనాలను సమీక్షిస్తున్న పత్రికా సంపాదకులకు, సమీక్షకులకు, శ్రద్ధగా పుస్తకాలను అమ్మి పెడుతున్న పుస్తక విక్రేతలకు, అశేష పాఠకలోకానికీ కృతజ్ఞతలు.

తొలి రోజుల్లో పుస్తకాలను అచ్చువేయడంలో సహకరించిన **ప్లానోగ్రాఫర్స్ మురళి, ప్రగతి ప్రెస్ హనుమంతరావు, సత్యం ప్రాసెస్ సత్యం, లక్ష్మీ డిజిటల్ గ్రాఫిక్స్ మూర్తి**లతో పాటు ఇప్పటికీ అదే సహకారాన్ని అంతే ప్రేమగా అందిస్తున్న **కళాజ్యోతి బాపన్న**గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఈ ప్రయాణంలో, ఈ సంకలనాలను ఆదరించి, ప్రేమించడంతోపాటు కథ 91ని ఆవిష్కరించిన **మధురాంతకం రాజారాం**, కథ 92ని ఆవిష్కరించిన **చాసో**, కథ 95ని ఆవిష్కరించిన **చలసాని ప్రసాదరావు**, కథ 99ని ఆవిష్కరించిన **వల్లంపాటి వెంకటసుబ్బయ్య, హరి** మమ్మల్ని అలా వదిలేసి సుదూర తీరాలకు వెళ్ళిపోయారు. వారికి కన్నీటి కృతజ్ఞతలు.

ఆది నుండి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న **నందిని సిధారెడ్డి, దేవిప్రియ,** ఇతర ద్వారకా మిత్రులకు, విజయవాడ **శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావు**, గుంటూరు **పెనుగొండ లక్ష్మీనారాయణ**లకు స్నేహపూర్వక కృతజ్ఞతలు.

ఇందరి సహకారంతోనే ఈ ప్రయాణం ఇలా సాగుతోంది.

మీ

**కథాసాహితి**

# కథా క్రమం


| | | | |
|---|---|---|---|
| 1. | రంకె | ... నారాయణస్వామి | 13 |
| 2 | ఈస్థటిక్ స్పేస్ | ... దగ్గుమాటి పద్మాకర్ | 29 |
| 3. | శిలకోల | ... మల్లిపురం జగదీశ్ | 39 |
| 4. | అమల సబేషిణి ఆల్ఫోన్స్ - కొడైక్కానల్ | ... భానుకిరణ్ | 47 |
| 5. | సుడిగాలి | ... సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి | 55 |
| 6. | మనమెప్పడో... | ... అట్టాడ అప్పల్నాయుడు | 65 |
| 7. | జాగరణ | ... అజయ్‌ప్రసాద్ | 81 |
| 8. | పరివర్తన | ... ఆరి సీతారామయ్య | 93 |
| 9. | ఆగిసాగిన అడుగులు | ... నల్లూరి రుక్మిణి | 109 |
| 10. | ఇగ వీడు తొవ్వకు రాడు | ... పెద్దింటి అశోక్‌కుమార్ | 125 |
| 11. | అతను | ... సాయి బ్రహ్మానందం గొర్తి | 135 |
| 12. | దొమ్మరిసాని | ... వంశీ | 145 |
| 13. | నాగరికథ | ... అనిల్ ఎస్. రాయల్ | 161 |
| | కథలు - కథకులు, 20 సంకలనాల కథల సూచి | | 171 |
| | సంకలనాలు - ఆవిష్కరణలు | | 178 |

# కృతజ్ఞతలు

గత పదకొండు సంవత్సరాలుగా శాశ్వత ప్రాతిపదికన **ఉత్తర అమెరికా తెలుగు సంఘం *(TANA)*** వారు అందిస్తున్న ఆర్థిక సహకారం వలన ఈ సంకలనాలు అతి తక్కువ ధరకు తెలుగు పాఠకులకు అందు తున్నాయి.

**తానా** సంస్థకు, దాని అధ్యక్షులు శ్రీ **కోమటి జయరామ్** గారికి...

ఈ విషయంలో ఎంతో చొరవ తీసుకొని ఈ సంకలనా లను తమవిగా భావించి, అభిమానించే ఆత్మీయ మిత్రులు, **తానా** ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్ శ్రీ **జంపాల చౌదరి**గారికి...

హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాం.

# గతానికి-వర్తమానానికి అనుసంధానం

## వాసిరెడ్డి నవీన్

గత ఇరవై ఏళ్ళుగా ఈ పని చేస్తూనే వున్నా ప్రతిసారీ ఏదో కొత్తదనం... ఏదో ఉత్సాహం...

రెండు దశాబ్దాలుగా పత్రికల్లో అచ్చయిన కథలన్నిటినీ చదివి, కట్టలు కట్టి జాగ్రత్త చేయడం- మరోవైపు ఆ కథలందించిన జ్ఞానాన్ని, ఆర్తిని, తడినీ కథలతోపాటు నలుగురికీ పంచిపెట్టడం... చదివిన ప్రతి కథకు ఓ అర్థాన్నీ, సందర్భాన్నీ వెతుక్కోవడం... దాని గురించి మాట్లాడ్డం...

ఇది దాదాపు నిత్యకృత్యమైపోయింది. కాదు, ఒక రకంగా జీవితమైపోయింది.

సంవత్సరానికి పదిహేను వందలు కథల చొప్పున లెక్కేసుకున్నా, దాదాపు ముప్ఫైవేల కథలు. కొన్ని చదవనవసరం లేనివి, మరికొన్ని చదివిన వెంటనే మర్చిపోయే కథలు, ఇంకొన్ని మర్చి పోలేనివి, మళ్ళీమళ్ళీ చదవాలనిపించేవి. మరికొన్నయితే లోపలికి పూర్తిగా ఇంకి పోయి, వెంటాడే కథలు. ఒక్కోసారి నాకే ఆశ్చర్యమేస్తుంది, సాహిత్యానికి ఇంత శక్తి ఉందా అని. సాహిత్యం జీవితానికి దర్పణం లేదా మార్గదర్శకమని చెప్పే మాటల్లో కొంత అతిశయోక్తి ఉందని అప్పుడప్పుడు అనిపించినా, ఇన్ని కథలు చదివిన జ్ఞాపకాలు వెంటాడుతుంటే- నిజమే, సాహిత్యానికి ఆ శక్తి ఉందనే అనిపిస్తుంది. అలా మనసు పొరల్లోకి ఇంకిపోయిన కథలు జీవితం మీద, జీవన విధానం మీద తమ ప్రభావాన్ని వేస్తూనే ఉన్నాయి.

ఇన్నాళ్ళకి మళ్ళీ ఒక్కసారి వెనుదిరిగి చూసుకుంటే- పోగు చేసి కట్టలు కట్టిన కథలు కథానిలయానికి చేరుకోగా, మనసులో నిలిచిపోయిన కథలను మననం చేసుకుంటూ ఉంటే, ఒక్కో కథ ఒక్కొక్క జీవితాన్ని ఆవిష్కరిస్తున్నది. ఒక్కొక్క కథ గతించిన జీవితాన్ని, సమాజాన్ని, చరిత్రను తిరిగి కళ్ళ ముందు నిలబెడుతోంది. నిజమే, సాహిత్యానికున్న శక్తి అపారమైనది.

గత రెండు దశాబ్దాల నాటి స్థాయి ఇప్పటి కథలకి లేదని బాధపడుతున్నా, దేనికదే ప్రత్యేకంగానూ కనబడుతోంది. కల్లోల కాలాల్లో వచ్చిన కథలకూ, నిజాలు నిగ్గుతేలాక

నిలకడగా వచ్చే కథలకూ తేడా ఇప్పుడు తెలుస్తోంది. మొన్నమొన్నటి గ్లోబలైజేషన్ ప్రక్రియ నడిచినంతకాలం వచ్చే కథల తత్వం వేరు, అది అనివార్యమైన పరిణామమని అర్థమై పోయాక, అది మనసుల్లోకి ఇంకిపోయాక వస్తున్న కథల స్వభావం వేరు. ఉద్యమాల వేడి తగ్గి, అసంతృప్తి సెగలు పెరిగాక, జరిగిన మార్పులు జీవితాల్ని ప్రభావితం చేశాక, జీవనగమనం అర్థమయ్యాక, పరిస్థితులకు తాత్కాలికంగానే అయినా రాజీపడ్డాక వచ్చే కథల తత్వం వేరు.

గతంలో మనల్ని గొప్పగా ఉత్తేజపరిచిన కొన్ని కథలు ఇప్పుడంతగా నచ్చకపోవచ్చు. ఇప్పుడు పేలవంగా ఉన్నాయనిపించిన కొన్ని కథలు భవిష్యత్తులో జీవన సూత్రాల్ని విప్పి చెప్పాయనీ అనిపించవచ్చు. పాత-కొత్తల మధ్య ఘర్షణ, వైరుధ్యం ఉన్నట్లే, తరాల మధ్య వైరుధ్యం ఉన్నట్లే, ఈ కథల మధ్యన కూడా అటువంటి వైరుధ్యం ఏమైనా ఉందా? ఆలోచించాలి.

ఈ సంధి స్థితిలో ***కథ 2009*** సంకలనం ఒక వారధిగా అనిపిస్తోంది. ***రంకె, ఆగి సాగిన అడుగులు, శిలకోల, ఇగ వీడు తొవ్వకు రాడు, సుడిగాలి*** వంటి కథలున్న ఈ సంకలనం లోనే ***నాగరికథ, ఈస్థటిక్ స్పేస్, జాగరణ, పరివర్తన, దొమ్మరిసా***ని వంటి కథలు కూడా ఉండడం యాదృచ్ఛికం కాదు, నేటి సమాజం ఉన్న స్థితికి దర్పణం.

గతాన్ని, వర్తమానాన్ని ఒకచోటికి చేర్చి చెప్పిన కథలు ***మనమెప్పుడో..., అమల సభేషిని...***

ఇప్పటికీ మన సమాజం వైరుధ్యాల పుట్ట. రకరకాల కారణాల వల్ల అవి పెరుగుతున్నాయే తప్ప తరగటం లేదు. దీనికి తోడు ఈమధ్య కాలంలో మారిన ఆర్థిక సమీకరణల వల్ల అగాథాల రూపురేఖలు మారిపోయాయి. అంతరాల్లో ఆర్థికత ప్రధానాంశమయింది. ఈ నేపథ్యంలో, దుర్భరంగా మారింది మాత్రం రైతు జీవితం. ఒకవైపు కట్టలు తెంచుకునే ఆగ్రహం, మరోవైపు ఏమీ చెయ్యలేని నిస్సహాయత, అసంతృప్తి- వీటి మధ్య ఘర్షణ. ఈ ఘర్షణ నుండి పుట్టిన కథలే ***రంకె, సుడిగాలి*** (ఆశ్చర్యంగా ఈ రెండు కథలు రాయలసీమ నుంచే).

***రంకె*** కథ ప్రతీకాత్మకంగా నడిచి మనకు కోపం తెప్పిస్తే, ***సుడిగాలి*** నిరలంకారంగా నడిచి గుండెను ఆర్ద్రంగా తాకుతుంది. రైతుల ఆత్మవేదనను గుండెలు పిండేలా పలికించిన ఈ కథలు భారత ఆర్థికస్థితికి ప్రమాద ఘంటికలు. అప్పుడెప్పుడో కోపంతో తన పంటను తానే నాశనం చేసుకున్న రైతు (సింగమనేని నారాయణ ***అడుసు*** కథలో) ఇప్పుడు తనను తనే నాశనం చేసుకుంటున్నాడు. అతని జీవితం ఈ స్థితికి దిగజారడానికి ఆర్థిక మూలాలు కారణం కాదూ! మరోవైపు అసలు భూమినే కోల్పోయిన రైతు చిన్న వ్యాపార జూదరిగా మారి, ఆ జూదంలో తనను తాను పందెంగా ఒడ్డడం బాధాకరం కదా! ***ఆగి సాగిన అడుగులు*** కథ రెండు తరాల మధ్య ఘర్షణగా కనబడినా,

ఈ సమాజంలోనే నెలకొని ఉన్న రెండు భావాల, రెండు దృక్పథాల మధ్య ఘర్షణగా కూడా భావించ వచ్చు. అభివృద్ధికి, విధ్వంసానికి మధ్యనున్న వైరుధ్యం ఏనాటికైనా పరిష్కరించబడేనా? అంతవరకూ ఈ విభజన అలా సాగవలసిందేనా? ఈ కాష్టం ఇలా రగలవలసిందేనా? ఈ ప్రశ్నలకు సమాధానాల అన్వేషణలో ఈ కథలు ఒక భాగం. మానవ వనరు పనికి రాని వస్తువుగా మారినపుడు అదే ప్రధాన పెట్టుబడిగా నిర్మితమైన ఈ దేశపు ఆర్థిక వ్యవస్థని ప్రశ్నించిన కథ ***ఆగిసాగిన అడుగులు***. ఈ ఊరు కాకపోతే మరో ఊరు- ఏదో ఒకచోట కౌలుకు భూమి దొరక్కపోదా అనుకునే రైతుకు ఉన్న ఆత్మవిశ్వాసాన్ని ఈ సమాజం అతనిలో ఎంతకాలం నిలబెట్టగలుగుతుందనే ప్రశ్నకు సమాధానమే ***ఇగ వీడు తొవ్వకు రాడు*** కథ. అందుకోసం మళ్ళీ పోరాటం, ఉద్యమం. జీవితమే ఒక పోరాటంగా మారిన దశకు అద్దం పట్టిన కథలివి.

ఈ సంకలనంలో అదే పోరాటపటిమను రకరకాల స్థాయిల్లో ప్రదర్శించిన ముగ్గురు స్త్రీలున్నారు. చామంతి (***శిలకోల***), దీపికారావు (***పరివర్తన***), డా॥ ఉత్పల (***అతను***). ఈ మూడు పాత్రలు భిన్నమైన సామాజిక స్థితి నుండి ఉద్భవించినవే అయినా, అంతిమంగా తమ కాళ్ళ దగ్గరికి నీళ్ళు చేరి తమను ముంచెయ్యబోతున్న దశలో వారివారి స్థాయిల్లో ఎదురుతిరిగి తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకున్నాయి. ***శిలకోల*** కథలో గిరిజన స్త్రీ చామంతి కున్న తెగువ, ధైర్యం ***అతను*** కథలో ఉత్పలకి లేకపోవచ్చు. లేదా అంత దారుణమైన స్థితి ఆమెకు ఎదురుకాకపోయి వుండవచ్చు. అయితే, ***పరివర్తన*** కథలోని దీపికారావు స్థితి వేరు. ఆమె తన నిస్సహాయస్థితి నుండి వేరే దారి తోచక భర్తను హత్య చేసినా, అలా చేయవలసింది కాదనే ఆమె ఆలోచన. కానీ అంతకుమించి మరో మార్గం తోచలేదనే సమాధానం. ఈ ముగ్గురి స్త్రీల పెనుగులాట తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడం కోసమే. వీరు పుట్టి పెరిగిన సమాజాలు వారికి ఆమాత్రం తెగువను, ధైర్యాన్ని ఇచ్చాయి. కానీ, ఏమీ చెయ్యలేని నిస్సహాయస్థితి ఈ దేశంలోని అనేకమంది స్త్రీలది. అందులో దొమ్మరిసాని (***దొమ్మరిసాని***), అమల (***అమల సబేషిని ఆల్ఫోన్స్- కోడైక్కాఇల్***) కూడా ఉన్నారు. (అమల సింహళ తమిళ స్త్రీ అయినా ఆమె మూలాలున్నది ఇక్కడే.) దొమ్మరిసాని, తనను నెక్కంటి క్రిష్ణబాబులా ఆత్మీయంగా చూసే మనిషి కోసం ఎదురుచూస్తూనే ఉంది అమాయకంగా. అందుకోసం తన శరీరాన్ని, అప్పుడప్పుడు భ్రమించి తన మనస్సును పణంగా పెడుతూనే ఉంది. ఆమె ఎదురు చూపు అంతమయ్యేదెప్పుడు? అలాంటి ప్రేమ కోసమే అమల కూడా ఎదురు చూస్తోందా? సింహళ దేశం నుండి కాందిశీకురాలుగా వచ్చి కోడైక్కాఇల్ వ్యభిచార కూపంలో ఇరుక్కుపోయిన అమల అమాయకపు మాటలు, చూపులు- ఈ మానవ నాగరికతను ఎంత ఆక్రోశంతో ప్రశ్నిస్తున్నాయో కదా!

***ఈస్థటిక్ స్పేస్*** సామాజిక స్థితికి అనుగుణంగా మారిపోతున్న సంబంధాలకు దర్పణమయితే, తదనుగుణంగా మారని మానసిక స్థితిని తెలియజెప్పిన కథ ***జాగరణ***. ఈ

రెండు కథల్లో ఉన్న విభిన్న కోణాలు, వాటిని రచయితలు స్పృశించిన తీరు స్త్రీ-పురుష సంబంధాలకు సంబంధించిన ఎన్నో విషయాలను చర్చకు తెస్తాయి. మానవ మస్తిష్కం ఎదుగుదలకు సమాజం ఎలా దోహదపడుతుందో అన్న అంశాన్ని ఈ రెండు కథలు విస్తృతంగానే చర్చించాయి. కథారచనలో రచయితలు చూపిన పరిణితి, సంయమనం ఆశ్చర్యం కలిగిస్తాయి. ఏమాత్రం అదుపు తప్పినా ఇవి అశ్లీల కథలయ్యే ప్రమాదం ఉంది.

గతాన్ని, వర్తమానాన్ని ఒక్కచోటికి తీసుకొచ్చి జరిగిన, జరుగుతున్న సామాజిక మార్పుల నేపథ్యంలో మారిన మానసిక స్థితిని చూపిన కథ **మనమెప్పుడో...** ఈ కథ చదివినంత సేపూ చలసాని ప్రసాదరావు రచించిన ఇలా మిగిలేం పుస్తకం గుర్తుకొచ్చింది. ఎక్కడ బయల్దేరి ఎక్కడెక్కడ తిరిగి ఎక్కడ ముగుస్తున్నాం? మనకి మనం వేసుకోవాల్సిన ఈ ప్రశ్నలకు సమాధానాలను ఈ కథలో వెతుక్కోవచ్చు.

తెలుగు కథల్లో పెరుగుతున్న వస్తువిస్తృతికి ఉదాహరణ ***నాగరికథ***. నిజానికి సైన్స్ ఫిక్షన్ రాయడమే కష్టం (అందులోనూ అర్థమయ్యీ కానట్లుండే టైమ్‌మిషీన్ గురించి). దానికి చరిత్రను జోడించి కథ రాసి, చదివింపజేయడం మరీ కష్టం. కానీ ఈ ఫీట్‌ని అవలీలగా సాధించారు రచయిత. సింధులోయ నాగరికతపై ఆర్యుల దాడిని టైమ్ మిషీన్‌తో అనుసంధానించి కథ చెప్పిన తీరు ఆశ్చర్యం గొలుపుతుంది. ఇది రచయిత అనిల్ ఎస్. రాయల్ తొలి కథ అంటే నమ్మలేం. అంతేకాదు, మనకంతగా తెలియని ఈలం కాందిశీకుల స్థితిగతుల గురించి ***అమల సవేషిని అల్ఫోన్స్- కోడైక్కానల్*** కథ రాసిన భానుకిరణ్‌కీ ఇది మొదటి కథే. చిన్న వయసులో కథలు రాయటం ప్రారంభించిన వీరిద్దరూ భవిష్యత్తు లో మరిన్ని మంచి కథలు రాయగలరని ఆశించడం అత్యాశ కాదు.

ఈ కథలన్నీ అద్భుతంగా పండాయా అంటే అవునని ఖచ్చితంగా సమాధానం చెప్ప లేను. కానీ, వివిధ వస్తువులను ఎన్నుకోవడంలోను, వాటికి వివిధ కోణాలను జోడించటంలోను, అందుకు కావల్సిన నేపథ్యాన్ని అందించడంలోను, తదనుగుణంగా కథను నిర్మించడంలోనూ ఈ రచయితలందరూ నిస్సందేహంగా తమ నేర్పుని ప్రదర్శించారు. ఒకటి రెండు కథల్లో నిడివి ఎక్కువైనట్లు, మరికొన్ని కథల్లో స్పష్టత లోపించినట్లు అనిపించినా- ఇవి నిస్సందేహంగా మంచి కథలు.

కాలం మళ్ళీ మంచి కథలను, కొత్త కథకులను చిగురిస్తోంది. ఆహ్వానిద్దాం...

***హైదరాబాద్, 9 నవంబర్ 2010***

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=98**